క్లుప్తంగా

సీట్లు మంజూరులో తాత్సారం తగదు


ఆర్డీవోకు సమస్యను విన్నవిస్తున్న విద్యార్థినులు

టెక్కలి: టెక్కలి బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు సీట్లు మంజూరు విషయంలో తాత్సారం చేయడం తగదని నిరుద్యోగ పోరాట సమితి అధ్యక్షుడు టి.సూర్యం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట విద్యార్థినులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో ఎం.కృష్ణమూర్తికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థినులకు వసతి గృహంలో తక్షణమే సీట్లు మంజూరు చేయాలని కోరారు.

మున్సిపల్ సమావేశం రేపు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ సాధారణ సమావేశాన్ని ఈనెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలన్నారు.

ఉపాధ్యాయుడు మృతికి సంతాపం


గణపతిరావు (ఫైల్)

సోంపేట: గొనకపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేసిన కోరకోల గణపతిరావు (45) సోమవారం రాత్రి టెక్కలిలో ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన మృతి పట్ల పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు తేరుకోటి కృష్ణారావు ఆధ్వర్యంలో మంగళవారం సంతాప సభ ఏర్పాటు చేసి ఆయన సేవలను కొనియాడారు. గణపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాజీమంత్రి పరామర్శ


పరామర్శలో మాజీ మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస మండలం పెదంచల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తలగాన మార్కండేయులు కుమార్తె లేపాక్షి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం మార్కండేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. వైస్ ఎంపీపీ తలగాన శ్రీరాములు, మాజీ సర్పంచ్ రౌతు శంకరరావు, మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పైల వెంకటరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు శిష్టు గోపీ, పట్టణ ఉపాధ్యక్షులు గుజ్జు జోగరావు, బమ్మిడి దివాకర్, గ్రామ పెద్దలు ఉన్నారు.

మాజీ మంత్రికి సత్కారం


అప్పలరాజుకు సత్కరిస్తున్న పట్టణ నాయకులు

కాశీబుగ్గ: వైఎస్సార్‌సీపీ పలాస–కాశీబుగ్గ పట్టణ కార్యదర్శిగా సిందిరి నరేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును తన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైల వెంకటరావు, మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపీ, ఉపాధ్యక్షుడు గుజ్జు జోగారావు ఉన్నారు.

పశువుల రవాణా వాహనం పట్టివేత

మందస: పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని మందస పోలీసులు కుంటికోట గ్రామం వద్ద సోమవారం పట్టుకున్నారు. ఎస్సై కె.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది మందస–కిల్లోయి రోడ్డు వద్ద తనిఖీలు జరపగా వ్యాన్‌లో పశువులను రవాణా చేస్తున్న విషయాన్ని గుర్తించారు. వెంటనే వ్యాన్‌ను అదుపులోకి తీసుకొని అందులో ఉన్న తొమ్మిది పశువలను స్వాధీనం చేసుకున్నారు. అయితే వీటిని నర్సన్నపేట, అలమండ సంతలకు తీసుకెళ్తున్నట్టు వ్యాన్ డ్రైవర్ చెప్పారని.. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

ఎరువులు పంపిణీ

టెక్కలి రూరల్: భగవాన్‌పురం, పోలవరం, లింగాలవలస గ్రామాల్లోని రైతులకు టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహన్‌రావు, మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు సోమవారం ఎరువుల పంపిణీ చేశారు. మండలంలో ఇప్పటి వరకు 240 మెట్రిక్ టన్నుల యూరియా, 100 మెట్రిక్ టన్నుల డీఏపీని రైతు సేవాకేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. అలాగే ప్రైవేట్ డీలర్ల వద్ద కూడా 200 మెట్రిక్ టన్నుల యూరియా, 120 మెట్రిక్ టన్నుల డీఏపీ, 210 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 60 మెట్రిక్ టన్నుల పొటాష్ ఎరువులు అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు.


కోటబొమ్మాళి మండలం రామేశ్వరంలో ప్రచారం చేస్తున్న నాయకులు


సంతబొమ్మాళి: చంద్రబాబు మోసాలు వివరిస్తున్న పార్టీ శ్రేణులు


కవిటి: బొయిరాగిపుట్టుగలో మాట్లాడుతున్న సమన్వయకర్త విజయ

ప్రజలను వంచించడం ▸ చంద్రబాబు నైజం

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అలవాటేనని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గ్రామస్థాయిలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'కార్యక్రమాన్ని సోమవారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్‌తోపాటు ఇతర హామీలు నెరవేర్చని విధానాన్ని పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వివరించారు. క్యూఆర్ కోడ్ పత్రాలను పంపిణీ చేశారు.



ఇచ్ఛాపురం రూరల్:

సూపర్ సిక్స్‌తో అన్నివర్గాల ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు వంచించారని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బొడ్డబడ పంచాయతీలో 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చేందుకు అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు ఆరితేరారన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు దాటిన మహిళలను ప్రతి నెల రూ.1500, నిరుద్యోగభృతి, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 50 ఏళ్లకే పింఛన్, వసతి దీవెన, విద్యా దీవెన ఇవన్నీ ఎక్కడ అమలు చేశారో చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని వీడియో ద్వారా స్థానికులకు వినిపించారు. అలాగే ఇంటింటికి వెళ్లి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చంద్రబాబు చెప్పిన హామీలు అమలు చేశారా లేదా అన్న అంశాన్ని నమోదు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పి.రాజశేఖర్, ఎంపీపీ బోర పుష్ప, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు నర్తు ప్రేమ్‌కుమార్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్‌లు లిట్టూపాడీ, నర్తు వరప్రసాద్, కారంగి త్రినాథ్, నీలాపు సారధిరెడ్డి, సంతోష్ మండలా, కౌన్సిలర్ బచ్చు జగన్, ఎంపీటీసీ సభ్యుడు నీలాపు జగదీష్‌రెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, ఆశి పురుషోత్తమరెడ్డి, ఉదయ్ బెహరా, గండు మహాపాత్రో, పొలి నాయక్ పాల్గొన్నారు.

టెక్కలి: చంద్రబాబు చేతిలో మరోసారి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు, కోటబొమ్మాళి మండలం పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్‌రాజు విజ్ఞప్తి చేశారు. చిన్నసాన, రామేశ్వరం, జియ్యన్నపేట గ్రామాల్లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన మేలును గుర్తు చేశారు. పార్టీ నాయకులు రోణంకి మల్లయ్య, కె.సంజీవ్, డి.రామకృష్ణారెడ్డి, ఎస్.వినోద్, బి.ఎల్లయ్య, జి.చిరంజీవులు, కె.గణపతి, ఎ.కళ్యాణి, జి.సోమేశ్వరరావు, శివారెడ్డి పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: కుటుంబ యజమానితో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయిస్తున్న పిరియా విజయ

నేడు కురుడు పంచాయతీలో..

కోటబొమ్మాళి మండలం కురుడు పంచాయతీలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ ఎస్.హేమసుందర్‌రాజు తెలిపారు.

సంతబొమ్మాళి: ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. కాపుగోదాయవలస, చిన్నతుంగాం, తాళ్లవలస పంచాయతీల్లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండని అడిగితే ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్షసాధింపు చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ అంగ లక్ష్మి జనార్దన్, గున్న సుకన్య, ఎంపీటీసీ సభ్యుడు వాడరేవు జగది, నాయకులు మేరుగు అప్పారావు, మార్పు నాగభూషణరావు, వాడరేవు రవి, అంగ మల్లేష్, డొక్కరి నీలకంఠం, బి.సీతారాం, వాడరేవు సింహాచలం, రామారావు పాల్గొన్నారు.

నందిగాం: అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా చంద్రబాబు చేసిన వంచనలను ప్రజలంతా గుర్తించాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. కాపుతెంబూరులో స్థానిక సర్పంచ్ పోలాకి మోహనరావు ఆధ్వర్యంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చి అధికారంలోని వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు చేసిన మోసాలను చెప్పి, ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాలు ఇవ్వకపోవడం వలన ఎంత మేర నష్టపోయారో వివరించాలని కార్యకర్తలకు సూచించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేశారని గుర్తు చేశారు. అంతకు ముందు గ్రామంలో నాయకులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాల కరపత్రాలు పంపిణీ చేసి క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయించారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి యర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, కణితి నారాయణమూర్తి, లవునిపల్లి ధనరాజ్, పోలాకి చిరంజీవులు, జద్యాడ జయరాం, కె.రమణ, సర్లాన బైరాగి, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, రేగల కూర్మారావు, కంచరాన శ్రీధర్, కణితి గిరి, పుష్యాసత్యం, బి.హనుమంతురావు, వై.క్రిష్ణారావు పాల్గొన్నారు.


నందిగాం: చంద్రబాబు చేసిన మోసాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న తిలక్ తదితరులు

కవిటి: దూగానపుట్టుగ పంచాయతీ బొయారాగిపుట్టుగలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ నాలుగో దశ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ పాల్గొని గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించడంతోపాటు చంద్రబాబు వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, నాయకులు ఎస్‌పీ నారాయణస్వామి, దూగాన భద్రాచలం, మురపాల లచ్చయ్య, దుద్ది సతీష్, బలగ డొంబురు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేయకుండా కక్షసాధింపు!

టెక్కలి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లు ఉన్న పంచాయతీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా తమ పంచాయతీలో పారిశుద్ధ్య పనుల చేయకుండా కక్షసాధిస్తున్నారని కోటబొమ్మాళి మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మురుగు కాలువలు, జంగిల్ క్లియరెన్స్ చేయాలని చెబుతున్నప్పటికీ అధికార పార్టీ కార్యకర్తల ఒత్తిడితో కనీసం పారిశుద్ధ్య పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లను ఎదుర్కొనే ధైర్యం లేక ఇలా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించకపోతే గ్రామస్తులతో కలిసి మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని ధనలక్ష్మి స్పష్టం చేశారు.


బోరుమజ్జిపాలెంలో అధ్వానంగా ఉన్న మురుగు కాలువ

విద్యార్థులకు నేత్ర పరీక్షలు



విద్యార్థులు తప్పని సరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సంతబొమ్మాళి ఎంఈవోలు చిన్నవాడు, అర్జునుడు అన్నారు. జాతీయ అంధత్వ దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో దండుగోపాలపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నేత్ర పరీక్షలు చేశారు. ఈనెల 21 నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు మండలంలో ఆరు నుంచి 18 సంవత్సరాలు ఉన్న ప్రతి విద్యార్థికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ ఎం.విశ్వనాథగంగాధర్, ఆప్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్, ప్రధానోపాధ్యాయులు పి.గంగన్న పాల్గొన్నారు.

–సంతబొమ్మాళి

మున్సిపల్ కార్మికుల నిరసన



తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెయ్యిల గణపతిరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతల మురగన్, కె.వెంకట్, ఎం.రవి, ఎస్.శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం ఉద్ధృతం చేస్తామన్నారు.

–కాశీబుగ్గ

కస్తూరి రంగ రంగా..



శ్రీరంగ రంగ రంగా.. కస్తూరి రంగ రంగా.. అంటూ వైష్ణవ భక్తులు శ్రీకృష్ణుడిని స్తుతిస్తూ గ్రామాల్లో తిరుగుతూ భక్తిభావాన్ని చాటుతున్నారు. వచ్చేనెల 16వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన చేతాన వైష్ణవులు ఊరూరా తిరుగుతూ జన్మాష్టమి కార్యక్రమానికి అవసరమై వనరులను సేకరిస్తున్నారు. సోమవారం కేశుపురంలో ఇంటింటికీ తిరుగుతూ పాండురంగ కీర్తనలతో సందడి చేశారు.

–ఇచ్ఛాపురం రూరల్

టీడీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

● వైఎస్సార్‌సీపీ నాయకులు

కంచిలి: టీడీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని రాధాక్రిష్ణ మందిరం ఆవరణలో సోమవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19న జరిగిన వైఎస్సార్‌సీపీ మండల సమావేశంలో కూటమి ప్రభుత్వ 15 నెలల కాలంలో చేసిన పరిపాలనలో లోపాలను ఎత్తిచూపే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వ్యవహారశైలిపై కూడా ఎంపీపీ దేవదాస్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించిన వ్యాఖ్యలను టీడీపీ నేతలు వక్రీకరించడాన్ని తప్పుపట్టారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే ఏకవచనంతో మాట్లాడినప్పుడు లేని అభ్యంతరం తన ప్రసంగంలో పొరపాటున ఒకమాట దొర్లితే టీడీపీ నేతలు అభ్యంతరం చేస్తున్న రీతి చూస్తుంటే 'మీరు మాట్లాడితే శ్రీరంగ నీతులు'ఎదుటివారు ఆ విధంగా వ్యాఖ్యానిస్తే మీరు అభ్యంతరం వ్యక్తం చేస్తారా అని ఎంపీపీ ప్రశ్నించారు. కంచిలి పీఏసీఎస్‌లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగిందని టీడీపీ నాయకులు పదేపదే అంటున్నారని.. ప్రస్తుతం అధికారం మీ చేతుల్లోనే ఉన్నందున దర్యాప్తు చేసి అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరారు. ఖరీఫ్‌లో రైతులకు కావల్సిన ఎరువులు ఇవ్వలేదని, సూపర్‌సిక్స్ హామీలు ఇవ్వకుండా తొలి అడుగు–సుపరిపాలన అంటూ ప్రజల్లోకి వెళ్తున్నారన్నారు. వీటిపై తాము ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా అనవసరమైన విషయాలతో ప్రెస్‌మీట్‌లు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు మంజూరు చేస్తామని చెప్పి మొదటి ఏడాది ఇవ్వలేదని, ఇప్పుడు రెండో ఏడాది కూడా ఖరీఫ్ సీజన్ దాటుతున్నా ఇంతవరకు ఇవ్వలేదని మండల వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి మద్దు వెంకటరావు ఆరోపించారు. మండలంలో పశువులకు పశుసంవర్ధక శాఖ నుంచి రాయితీపై ఇచ్చిన పశుదాణా కూడా కేవలం టీడీపీ నేతల కనుసన్నల్లోనే వారికి సంబంధించి వారికే పంపిణీ చేశారని, సాధారణ రైతులకు ఒక్క బస్తా కూడా అందజేయలేదని ఆరోపించారు. ఇవన్నీ వాస్తవాలు కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి కోసం మాట్లాడకుండా అనవసర రాజకీయాలు చేయడం టీడీపీ నేతలకు తగదని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, నాయకులు లద్దు కేశవపాత్రో, యారడి ఆనందరావు, బుడ్డెపు విశ్వనాథం, పలికల జయరాం, కొత్తకోట శేఖర్, గుమ్మడి రామదాస్, తలగాన తిరుపతిరావు, పైల మోహనరావు, మెండ మురళీనాయుడు, తమరాల శోభన్‌బాబు, మద్దు అభి పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, నాయకులు

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు గర్హనీయం


నిరసన తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మందస: రాజాంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు గర్హనీయమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. అక్రమ మద్యం పేరుతో అతన్ని అరెస్టు చేయడం దారుణమన్నారు. వి.జి.పురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం సమావేశం మండల పార్టీ అధ్యక్షులు దల్లీ జానకీరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి అరెస్టును నాయకులు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం గ్రామస్థాయిలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహణపై నాయకులు చర్చించారు. సమావేశంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు చింతాడ గణపతి, పులారి పితాంబరం, బత్తిన లక్ష్మణరావు, సురేష్ పాణిగ్రాహి, కర్రి గోపాల్, వైకుంఠరావు, దువ్వు జగదీష్, బృందా, హరికృష్ణ, బత్తిన వెంకట్, మామిడి కృష్ణారావు, రవి, సొర్ర డిల్లీరావు, గుంపు జగదీష్, చెరుకుపల్లి లక్ష్మణరావు, మద్దిల రామారావు ఉన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టులో హక్కుల ఉల్లంఘన


మోహన్‌రావు

టెక్కలి: ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు కొన్నిరకాల హక్కులు ఉంటాయి. అటువంటి హక్కులను ఉల్లంఘించి ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడం దారుణమని టెక్కలికి చెందిన న్యాయవాది సింగుపురం మోహన్‌రావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో కేవలం ఆరోపణలతో మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడం చంద్రబాబు చేస్తున్న రాజకీయ కక్షలో ఒక భాగమన్నారు. పాల్స్ కేసును సృష్టించి వైఎస్సార్‌సీపీ నేతల పట్ల కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు మంచిది కావన్నారు.

చంద్రబాబు పాలనలోనే లిక్కర్ మాఫియా!

● వైఎస్సార్‌సీపీ టెక్కలి ఇన్‌చార్జి తిలక్


మాట్లాడుతున్న పేరాడ తిలక్


టెక్కలి: రాష్ట్రంలో 2014–19 సంవత్సరాల మధ్య చంద్రబాబు పాలనలోనే పెద్ద ఎత్తున లిక్కర్ మాఫియా జరిగిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆరోపించారు. ఆయనకు చిత్తశుద్ధి ఉంటే ఆ కాలంలో జరిగిన లిక్కర్ లావాదేవీలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ హామీలపై ప్రజలను మభ్యపెట్టడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగానే లిక్కర్ వ్యవహారాన్ని ఒక అంశంగా ఎంచుకుని ఎంపీ మిథున్‌రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు పాలనలోనే రాష్ట్రంలో డిస్టలరీలు ఏర్పాటు చేశారని.. అంతే కాకుండా పూర్తిస్థాయిలో ప్రైవేట్ వ్యక్తులతో మద్యం దుకాణాలు, పర్మిట్ రూమ్‌లునడిపించి వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారని వ్యాఖ్యానించారు. గత వైఎస్సార్‌సీపీ సర్కార్ హయాంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపించి వాటి పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఎస్ఈబీ వంటి వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. అలాగే మద్యం దుకాణాల సంఖ్యను తగ్గించి అధికారులు నిరంతరం నిఘా ఉంచే విధంగా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఎట్టి పరిస్థితుల్లో లిక్కర్ స్కాం జరిగే అవకాశం లేదన్నారు. టెక్కలి నియోజకవర్గంలో మంత్రి అచ్చెన్నాయుడు సోదరుడు హరివరప్రసాద్ ప్రస్తుతం చేస్తున్న లిక్కర్ మాఫియాపై చంద్రబాబు దృష్టి సారిస్తే అసలు నిజాలు తెలుస్తాయన్నారు. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అప్లికేషన్‌లు వేసినప్పటి నుంచి దుకాణాల మంజూరు, సిండికేట్, ఒడిశా నుంచి మద్యం తరలింపు, విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు, కల్తీ మద్యం అమ్మకాలు మంత్రి సోదరుడు కనుసన్నల్లో జరుగుతున్నాయన్నారు. అధికారులకు దమ్ముంటే టెక్కలి నియోజకవర్గంలో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.


కదంతొక్కిన అంగన్‌వాడీలు

టెక్కలి: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ సిబ్బంది సోమవారం టెక్కలి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వేతనాలు పెంచాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

ఇచ్ఛాపురం టౌన్: స్థానిక అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయం మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. డిజిటలైజేషన్ అమలు చేసేకంటే ముందు కంప్యూటర్లు, అవసరమైన నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సుప్రీకోర్టు ఆదేశాల మేరకు ఆధార్, ధ్రువీకరణ, ముఖగుర్తింపు లేకుండా లబ్ధిదారులందరికీ పోషకాహారాన్ని అందించాలని కోరారు.


ఇచ్ఛాపురం టౌన్: నిరసనలో అంగన్‌వాడీ వర్కర్లు


టెక్కలి: ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


పలాస: ధర్నాలో అంగన్‌వాడీ సిబ్బంది

పలాస: కాశీబుగ్గ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వా డీలు ధర్నా చేశారు. సీడీపీవో పార్వతికి వినతిపత్రం అందజేశారు. యూనియన్ ప్రతినిధులు డి.సునీత, ఆర్.భవాని, బి.నిర్మల, జి.నారాయణి, యు.దానమ్మ, ఆర్.అరుణ పాల్గొన్నారు.